జగమంతా రామమయం

రాంనగర్‌లో అన్నం వడ్డిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నందనవనంలో పూజల్లో పాల్గొన్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ముషీరాబాద్/ కవాడిగూడ/ చిక్కడపల్లి, జనవరి 22: అయోధ్యలో బాల రాముడు కొలువుదీరిన వేళ నగరమంతటా ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. సోమవారం అడిక్‌మెట్ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద వీబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని కరసేవకులు కొండపల్లి మా ధవ్, ఉవ్వూరు శేషసాయిని సన్మానించారు.

రాంనగర్‌లో.. రాంనగర్ రామాలయంలో ఎమ్మెల్యే గోపాల్, ఆలయ చైర్మన్ రవియాదవ్, ముఠా జయసింహా పాల్గొన్నారు. వాసవి సేవా సమితి రాంనగర్ శాఖ ఆధ్వర్యంలో పూజలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. వాసవి సేవా కేంద్రం అధ్యక్షుడు రమేశ్, మల్లి కార్జున్, వాసవి సేవా సమితి కన్వీనర్ రాజశే ఖర్‌గుప్త, అధ్యక్షుడు వాడకట్టు రాజు, చల్లా శివకుమార్, బుక్కా రమేశ్ పాల్గొన్నారు. రాంనగర్ ఈ సేవా వద్ద బీఆర్ఎస్ నాయకులు వెంకటరామ్‌రెడ్డి, నాగులు యాదవ్, సత్యానగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. విద్యానగర్ రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది.

అంబర్‌పేట, జనవరి 22 : డీడీ కాలనీలోని వాటర్‌వర్క్స్ వద్ద కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ తెరను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్యాకిషన్ రెడ్డి హాజరయ్యారు. బాగ్‌అంబర్‌పేట నందనవనంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిదుర్గాప్రసాద్ రెడ్డి హాజరై పూజలు చేశారు. ఛే నంబర్‌లో నిర్వహించిన పూజల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎడ్ల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కరసేవకుల పోరాట ఫలితమే రామ మందిర నిర్మాణం

కర సేవకుల పోరాట ఫలితమే అయోధ్యలో రామ జన్మభూమి మందిర నిర్మాణమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం అయోధ్యలోని రామమందిరంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా కోఠిలోని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయం విజయశ్రీ భవన్ వద్ద పూజలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బండారు దత్తాత్రేయ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి సత్యంజీ, రాష్ట్ర అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, కార్యదర్శి పండరీనాథ్ పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్, జనవరి 22

బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా లాల్‌దర్వాజ సింహవాహిని శ్రీ మహంకాళి ఆలయకమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి, ప్రతినిధులు సి.రాజేందర్ యాదవ్, కె.విష్ణుగౌడ్, కె.వెంకటేశ్, మాణిక్‌ప్రభుగౌడ్, సీ.రాజ్‌కుమార్, శీరా రాజ్‌కుమార్, బి.మారుతి యాదవ్, జి.అరవింద్‌గౌడ్ పాల్గొన్నారు.

- చాంద్రాయణగుట్ట, జనవరి 22

దీపావళి పండుగలా జరుపుకున్నారు..

అయోధ్యలో శ్రీరామచంద్రుని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రజలు దీపావళి పండుగలా జరుపుకున్నారని గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ అన్నారు. రాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా గోషామహల్ నియోజకవర్గంలో జరిగిన పూజలలో ఆయన పాల్గొన్నారు.

- అబిడ్స్, జనవరి 22

గుడిమల్కాపూర్ మహేశ్‌నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శివ్‌బాగ్ శివాలయంలో సంఘసేవకుడు యాదయ్య, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పట్నం సుబ్బారావు, ప్రతినిధులు రాకేశ్, న్యాయవాది రాజశేఖర్, రాంరెడ్డి పూజలు నిర్వహించి, అన్న ప్రసాద పంపిణీ చేపట్టారు. **- అబిడ్స్, జనవరి 22**

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బాగ్‌అంబర్‌పేట డివిజన్ పాములబస్తీలో రూ.28లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.పద్మావతిడీపీరెడ్డి, డీఈ ప్రవీణ్‌కుమార్, ఎలక్ట్రికల్ డీఈ వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు. **- అంబర్‌పేట**

శ్రీబాలరాముడి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో అయోధ్యకు వెళ్లిన న్యాయవాదులు ఆలేనగేశ్, రాజ్యవర్ధన్‌రెడ్డిలను సన్మానించా రు. నాంపల్లిలోని అమ్మవారి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ బార్‌అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు తిరుపతివర్మ, సురేఖదీప్‌సింగ్, రాములు, యాదగిరి, చింతల కృష్ణ పాల్గొన్నారు.

- నాంపల్లి కోర్టులు

అడిక్‌మెట్‌లో కరసేవకుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు – ముషీరాబాద్

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ సంగం రామ మందిరం వద్ద ర్యాలీని ప్రారంభిస్తున్న మతాధిపతి రాహుల్‌దాస్ బాబా,పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రావు,స్థానిక నాయకులు బాలప్రసాద్ తివారి, వినేష్ సింగ్

- మెహిదీపట్నం, జనవరి 22

అయోధ్యలో శ్రీ రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా విశ్వేశ్వర్ నగర్‌లోని శ్రీ సీతారామచంద్ర ఆలయంలో ఉత్సవాలు నిర్వహించారు. కార్వాన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మిత్రకృష్ణ పాల్గొని పూజలు చేశారు. **- కార్వాన్, జనవరి 22**

సుందరయ్య పార్కు సమీపంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ముఠా జయసింహ తదితరులు. – చిక్కడపల్లి

అయోధ్య బాల రాముడి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో గోల్నాక డివిజన్ శంకర్ నగర్‌లో పూజలు చేస్తోన్న బీఆర్ఎస్ నాయకులు దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ **- గోల్నాక, జనవరి 22**

శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా తాళ్లగడ్డ ఆంజనేయస్వామి గాయత్రిదేవి ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా, శ్రీరామ పారాయణం, అన్న ప్రసాద వితరణ, గాయత్రి దేవాలయం చైర్మన్ సూర్యప్రకాశ్‌గారి ఆధ్వర్యంలో వేడుకగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. **- చార్మినార్, జనవరి 22**

బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో హర్రాస్‌పెంట శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు ఎస్.గోపాల్‌రావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

- కాచిగూడ, జనవరి 22

అయోధ్యలో శ్రీ బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మాజీ ఎంపీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిజాం కళాశాలలో నిర్వహించిన పూజలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పూజలు చేశారు. భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లో కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్‌లు శంకర్‌యాదవ్, డాక్టర్ సురేఖ ఓంప్రకాశ్ భీష్మ, శశికళా క్రిష్ణ, కార్యకర్తలు పెద్దెత్తున పాల్గొన్నారు.

- సుల్తాన్‌బజార్, జనవరి 22

నుమాయిష్‌లో ..

అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్యేందర్, ఉషదంపతులు, కార్యదర్శి హనుమంతరావు, కోశాధికారి ఏనుగుల రాజేందర్ కుమార్, స్టాల్స్ అలాట్‌మెంట్ కన్వీనర్ ప్రభాశంకర్ దంపతులు, సంయుక్త కార్యదర్శి చంద్రజిత్ సింగ్‌లు కల్యాణ మహోత్సవ పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణ వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.

- అబిడ్స్, జనవరి 22

అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా మాసబ్ ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జే లక్ష్మణ్‌నాయక్, వెంకట శ్రీనివాస్ పూజలను నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవ నీత, హాస్టల్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి జగదీశ్వర్, ఎస్ఎఫ్‌సీ కో – ఆర్డినేటర్ డాక్టర్ ఎం వెంకటరమణ పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్,జనవరి 22**

ఇందిరాపార్కు చౌరస్తాలో బాణసంచా పేల్చి సంబురాలు జరుపుకుంటున్న కార్పొరేటర్ గోడ్చల రచనశ్రీ, జి. వెంకటేశ్, మహేందర్‌బాబు. – కవాడిగూడ

సమాజసేవలో భాగస్వామ్యం కావాలి

తెలుగు యూనివర్సిటీ, జనవరి 22 : తెలుగు రాష్ట్రాలలో బ్రాహ్మణ సంక్షేమ వేదిక చేస్తున్న కృషిని తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు కొనియాడారు. నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో పలువురు సమాజ సేవకులకు సత్కార సభ ఘనంగా జరిగింది. బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపక కార్యదర్శి బాల శ్రీనివాసులు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో టీటీడీ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులుతో పాటు ఐఆర్ఎస్ అధికారి కృష్ణ కౌండిన్య, బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీనర్సింహాచార్యులు, దైవజ్ఞశర్మ, సినీ నటులు జెన్నీ పాల్గొని సమాజసేవలో భాగస్వామ్యానికి ఆర్థికంగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చి ఒప్పంద పత్రాలు అందజేసిన 65మంది ఆయా సంస్థల అధిపతులకు సన్మానం చేశారు.

రోజారమణి, ఆమనిలకు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్ పురస్కారం

రవీంద్రభారతి, జనవరి 22 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ శోభన్‌బాబు సేవా సమితి, సీల్‌వెల్ కార్పొరేషన్ – కృతిలయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నటభూషణ్ శోభన్‌బాబు 88 జయంతిని పురస్కరించుకొని సినీనటులు రోజారమణి, ఆమనిలకు శోభన్‌బాబు సిల్వర్ జీవిత సాఫల్య పురస్కారం బహూకరణ, సీల్‌వెల్ సినీసుస్వరాలు–49 కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్‌గుప్త, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావులు విచ్చేసి జ్యోతిప్రజ్వలం చేసి రోజారమణి, ఆమనిలకు శోభన్‌బాబు జీవిత సాఫల్య పురస్కారాలను బహూకరించారు.

యువకుడు ఆత్మహత్య

కాచిగూడ,జనవరి 22: ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన దినేశ్‌కుమార్‌యాదవ్ (26) ఫలక్‌నుమాలోని ప్లాస్టిక్ కంపెనీలో పనిచేస్తున్నాడు. ఇష్టం లేకున్నా కుటుంబ సభ్యులు పెళ్లికుదిర్చారు. మనస్థాపం చెందిన అతడు ఆదివారం అర్ధరాత్రి బుద్వేల్ – ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య రాయపూర్–కాచిగూడ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న హెడ్ కానిస్టేబుల్ సమ్మయ్య ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులోఉన్నది.

లెనిన్ జీవితం నేటి తరానికి స్ఫూర్తి

తెలుగు యూనివర్సిటీ, జనవరి 22: ప్రపంచ కార్మికోద్యమ నేత లెనిన్ శత వర్ధంతి సభ సీపీఐ ఎం.ఎల్. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. రాష్ట్ర కమిటీ సభ్యులు టి. పూర్ణచందర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో దక్షిణ భారత రాజకీయ సమాఖ్య వ్యవస్థాపకులు ఎం.డి. రషీద్, ఐఎఫ్‌టీయూ జాతీయ నాయకులు షేక్‌షావలీ, రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం పాల్గొన్నారు.

వడ్డెరుల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి, జనవరి 22 : వడ్డెరుల సమస్యలు పరిష్కరించాలని వడ్డెర భవన సముదాయ ట్రస్ట్ తెలంగాణ సభ్యులు సోమవారం బీసీ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంకు విన్నవించారు. స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించినందుకు ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ, వైస్ చైర్మన్ఎత్తిరి అంతయ్య బుర్రా వెంకటేశంను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించాలి

ఏజెన్సీ ఏరియాలో కల్లుగీత సొసైటీలను పునరుద్ధరించాని కల్లుగీత కార్మికులు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి. రమణ, బెల్లకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వినతిపత్రం ఇచ్చారు. 16 అంశాలతో కూడిన వినతి పత్రం మంత్రికి ఇవ్వగా.. సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకట నర్సయ్య, కృష్ణస్వామిగౌడ్, బోయనపల్లి సుధాకర్‌గౌడ్, ఆంజనేయులు, హరిచరణ్‌గౌడ్, ప్రేమ్‌దాస్ గౌడ్ ఉన్నారు. **- చిక్కడపల్లి, జనవరి 22**

వృత్తి నైపుణ్య కోర్సులు నేర్చుకోవాలి

లంగర్‌హౌస్ డివిజన్ అఫ్సర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన కుట్టు, వృత్తి నైపుణ్య కోర్సుల శిక్షణ కేంద్రాన్ని సోమవారం సాయంత్రం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృత్తి నైపుణ్య కోర్సులను నేర్చుకొని ఉపాధిని పొందాలని తెలిపారు. **- మెహిదీపట్నం, జనవరి 22**

సరోజినిదేవి కంటి దవాఖాన అభివృద్ధికి కృషి

ప్రజలకు నాణ్యమైన కంటి వైద్యం అందించడానికి డాక్టర్లు కృషి చేయాలని, దవాఖాన అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. సోమవారం సరోజినిదేవి కంటి దవాఖానలో ఆకస్మికంగా పర్యటించారు. సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం, ఆర్ ఎంఓలు డాక్టర్ నజాఫీబేగం,డాక్టర్ విమలతో ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్ పలు అంశాలపై చర్చించారు.

- మెహిదీపట్నం, జనవరి 22

ఉస్మానియా..ప్రిన్సిపాల్ శశికళారెడ్డికి వీడ్కోలు

సుల్తాన్‌బజార్, జనవరి 22 : స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళారెడ్డికి కళాశాల వైద్య విద్యార్థులు, ఉద్యోగులు సోమవారం వీడ్కోలు పలికారు. కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శశికళారెడ్డిని విద్యార్థులు డాక్టర్ మరళీకృష్ణ, డాక్టర్ దినేశ్, డాక్టర్ సాయికిరణ్ ఆధ్వర్యంలో గుర్రపు బగ్గీపై ఊరేగిస్తూ పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్, తెలంగాణ రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ త్రివేణి, కోఠి ఈఎన్‌టీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ టి. శంకర్, ఉస్మానియా మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ తఖీయొద్దీన్ ఖాన్ పాల్గొని డాక్టర్ శశికళారెడ్డిని సన్మానించారు. ఇదిలా ఉంటే ఉస్మానియా మెడికల్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ఓఎంసీ ఫోరెన్సిక్ విభాగానికి చెందిన ప్రొఫెసర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టకీయొద్దీన్ ఖాన్‌ను నియమిస్తూ రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ త్రివేణి ఉత్తర్వులు జారీ చేశారు.

డాక్టర్ మహ్మద్ టకీయొద్దీన్ ఖాన్

రాహుల్‌గాంధీపై దాడికి పాల్పడటం హేయమైన చర్య

సుల్తాన్‌బజార్, జనవరి 22: భారత్ జోడో యాత్రకు వస్తున్న స్పందనతో కంగారు పడుతున్న బీజేపీ గుండాలు ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీపై దాడికి పాల్పడటం హేయమైన చర్య అని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. రాహుల్‌గాంధీపై అస్సోంలోని సోనిత్‌పూర్ జిల్లాలో జరిగిన దాడికి నిరసనగా బషీర్‌బాగ్ బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా నుంచి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఐఏసీసీ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్సీలు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్, మాజీ ఎంపీలు రేణుకాచౌదరి, మధుయాష్కీ గౌడ్ పాల్గొన్నారు.

THE CO-OPERATIVE HOUSING SOCIETY (NALLAKUNTA) LTD.
(Regd.No.21027)
H.No.2-2-1137/3/A/3/1, New Nallakunta, Hyderabad 500044
Land Line No.040-27560858

NOTICE

Date: 07-01-2024

To
The Respected Members.

The 74th General Body Meeting of the Co-Operative Housing Society (Nallakunta)Ltd. Will be held on 28-01-2024 (Sunday) at 10:30 A.M in our Society Premises under the Presidentship of Sri.N.Venkateswara Rao, President of the society. The members are making it convenient to attend the meeting without fail. All the members are requested to bring their ID Proof and to submit latest photos for voter list and ID Cards and also once again remaindered that, to pay the balance of Rs.200/-share capital (who have not paid so far) as per rule 18 of TCS Act 1964 for getting eligibility to vote in election. Proxies are not allowed. Members who fail to attend 2 G.B meeting continuously liable for Disqualified, Lunch follows.

Sd/- J.GOPAL RAO
Secretary